# ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా 20వ వార్షికోత్సవ వేడుకలు

**తేది: 22.04.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయం 20వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఉదయం వర్శిటీలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళుర్పించారు. అదేవిధంగా వర్శిటీ భాషా భవనంలో గాంధీ విగ్రహం, శ్రీకృష్ణదేవరాయ విగ్రహం, సరస్వతి ప్రతిమకు పూలలు వేశారు. అనంతరం వర్శిటీ ఓపెన్ ఎయిర్ స్టేడియంలో సాయంత్రం 4.00 గంటలకు వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారి అధ్యక్షతన వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, **రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.కె.లక్ష్మీనారాయణ** గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు డ్యాన్, మ్యూజిక్, కల్చర్ అండ్ ట్రెడీషన్ ద్వారా సహజసిద్ధమైన నైపుణ్యాన్ని మరియు జీవితనైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు విద్యార్థులకు విజ్ఞానాన్ని ప్రసాదించినట్లైతే వారు మంచీ చెడులను ఎంపిక చేసే నైపుణ్యాన్ని అలవర్చుకుంటారన్నారు. ప్రతి విద్యార్థి కనీసం ఆసియా, యూరోప్, అరబిక్ భాషల్లో ఏదైనా ఒకదాన్ని నేర్చుకుని వుండాలని, విశ్వవిద్యాలయాల్లోనే భాషలపైన పట్టు సాధించినట్లైతే ఉద్యోగాల్లో వారు రాణిస్తారన్నారు.  తిరుక్కురల్ చెప్పిన విధంగా భాష మరియు గణితం ఈ రెండు కళ్ళులాంటివని కావున విద్యార్థులు భాషలపైన, గణితంపై విద్యార్థులు పట్టుసాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అధ్యాపకులు విద్యతో పాటు సమాజంలో పరిస్థితులను, ఆర్థిక పరిస్థితులను తెలుపుతూ వారిలో సామాజిక విలువలు పెంపొందింపజేయాలని కోరారు. విద్యార్థులు అద్దం ముందు నిల్చుని తమ బాహ్య సౌందర్యాన్ని చూసుకుంటారే కానీ వారిలోని అంతర్ సౌందర్యమైన గుణాలను పెంచుకోవడానికి ప్రయత్నించాలని తెలిపారు. అనంతరం **ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ** గారు మాట్లాడుతూ.... విశ్వవిద్యాలయం ఈ సంవత్సర కాలంలో సాధించినటువంటి ప్రగతిని వివరిస్తూ మూడు సంవత్సరాల తరువాత సిబిసిఎస్‌కి అనుగుణంగా పాఠ్యాంశాలను పొందుపరుస్తూ అకడమిక్ సెనేట్ సమావేశాన్ని జరపడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయంలో బసవసమితితో ఎమ్‌వోయూ చేసుకోవడం వలన విశ్వవిద్యాలయానికి అవసరమైనంత నిధులు మంజూరు చేయడానికి కర్ణాటక ప్రభుత్వం సుముఖత తెలిపిందని ఈ సందర్భంగా తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా తరగతులను పూర్తి చేసిన రెండు బ్యాచ్‌ల విద్యార్థులకు అందరికీ ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. టిటిడి వారి నుండి రావాల్సినటువంటి నిధులు రెండు సంవత్సరాల బకాయిలను మంజూరు చేయించుకున్నామన్నారు. యుజిసి నిధులను యూనివర్శిటీ అభివృద్ధికి వెచ్చించి లైబ్రరీ, బాలికల వసతిగృహం, సైన్స్ ల్యాబ్‌లను అభివృద్ధి పరిచామని తెలిపారు. బోధన సిబ్బందికి సీఈఎస్ ఇవ్వడానికి, బోధనేతర సిబ్బందికి పదోన్నతులు ఇవ్వడానికి, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి అరియర్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.పెంచలయ్య గారు వర్శిటీ వార్షిక రిపోర్టును సభలో చదివి వినిపించారు. అనంతరం ముఖ్య అతిథి డా.కె.లక్ష్మీనారాయణ గారిని వర్శిటీ వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ గారు శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీలకు సంబంధించి బహుమతులను అందజేశారు. అనంతరం పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించి వకృత్వ, వ్యాస రచన పోటీలు, క్రీడా పోటీలకు సంబంధించి బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

ఈ వేడుకల్లో వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, అన్ని శాఖల పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426. A.P.
20th Annual Day Celebrations


DRAVIDIAN UNIVERSITY
20th Annual Day Celebrations


DRAVIDIAN UNIVERSITY
20th Annual Day Celebrations


DRAVIDIAN UNIVERSITY
Annual Day Celebrations